RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

తెలంగాణ రైజింగ్-2047'లో భాగస్వామ్యం అవ్వండి 2



| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 183 | ఆగస్టు 03 సోమవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 183 | August 03 Monay2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |



## అదనంగా పన్నుల వాటాను విడుదల చేయడంపై తీవ్ర హర్షం

**అమరావతి జనసంఘర్షణ**

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అదనంగా పన్నుల వాటాను విడుదల చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ తరుణంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నుంచి అందిన ఈ సమయానూకూలమైన ఆర్థిక సహాయం రాష్ట్రంలో చేపట్టే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతో బలాన్ని చేకూరుస్తుందని ఆయన నమ్మకం వెలిబుచ్చారు. సాధారణంగా ప్రతి నెలా పదో తేదీన కేంద్రం నుంచి రాష్ట్రాలకు పన్నుల వాటా నిధులు బదిలీ అవుతుంటాయి. అయితే, ఈసారి ఎలాంటి ఆలస్యం లేకుండా గడువుకు ముందే ఏపీకి అదనంగా రూ.4,597 కోట్ల భారీ నిధులను కేంద్రం కేటాయించింది. ఈ సానుకూల పరిణామంపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు తన అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా హర్షం వ్యక్తం చేస్తూ పోస్ట్ పెట్టారు. అభివృద్ధి పనులకు మరింత ఊతం: సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఈ అదనపు నిధులు రాష్ట్రంలో అమలవుతున్న వివిధ సంక్షేమ మరియు అభివృద్ధి పనులకు గొప్ప ఊతమిస్తాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర పురోగతికి కేంద్రం అందిస్తున్న నిరంతర సహకారం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రధాని



మోదీ నాయకత్వంలో అందుతున్న ఈ ఆర్థిక మద్దతు ఏపీని ప్రగతి పథంలో ముందుకు నడిపించేందుకు దోహదపడుతుందని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్ భారీ వర్షం

**హైదరాబాద్ జనసంఘర్షణ**



హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్నట్టుండి వాతావరణం మారిపోయి భారీ వర్షం కురుస్తోంది. ప్రధానంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్‌లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుండటంతో రహదారులపైకి పానీ చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. వర్షం ప్రభావిత ప్రాంతాలు (సాయంత్రం వరకు) తెలంగాణ వెదర్‌మ్యాన్ అందించిన సమాచారం ప్రకారం, సాయంత్రం వరకు నగరంలోని దాదాపు అన్ని ప్రధాన మండలాల్లో వర్ష సూచన ఉంది:
పశ్చిమ, మధ్య హైదరాబాద్: జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, ఖైరతాబాద్, అబిడ్స్, నాంపల్లి, హిమాయత్‌నగర్, షేక్‌పేట్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, గోల్కొండ. పాతబస్తీ దక్షిణ భాగం: చార్మినార్, మలక్‌పేట్, బహదూర్‌పురా.ట్రాఫిక్ ఆంక్షలు ట్రాఫిక్ జామ్: వర్షం కారణంగా నిమిషాల వ్యవధిలోనే నీరు నిలిచిపోయే అవకాశం ఉన్నందున ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలి. హించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. అత్యవసరం అయితేనే బయటకు రావచ్చు: భారీ వర్షాల నేపథ్యంలో అవసరమైతే తప్ప బయటకు రావద్దని, మెట్రో లేదా ప్రజా రవాణాను వినియోగించుకోవడం సురక్షితమని సూచించారు.

## కీవ్‌పై భారీగా రష్యా దాడులు



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

ఉక్రెయిన్ రాజధాని కీవ్‌ను లక్ష్యంగా చేసుకుని రష్యా సైన్యం శనివారం ఉదయం అత్యంత భీకరమైన దాడికి పాల్పడింది. బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఏకకాలంలో జరిపిన ఈ వరుస దాడిలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా, మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఉదయం పూట ప్రజలు నిద్రలేచే సమయానికి జరిగిన ఈ దాడులతో కీవ్ నగరం ఒక్కసారిగా దద్దరిల్లింది. రష్యా సేనలు జరిపిన ఈ వినాశకర దాడితో పలు ప్రాంతాల్లో భారీ ఆస్తినష్టం వాటిల్లింది. ఈ దాడుల కారణంగా కీవ్‌లోని పలు నివాస ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. సోలోమియానెస్కి జిల్లాలో ఉన్న ఒక ఐదు అంతస్తుల నివాస భవనంపై క్షిపణి శకలాలు పడటంతో భవనం పాక్షికంగా ధ్వంసమైంది. ఈ ప్రమాదకర పరిస్థితుల మధ్య అప్రమత్తమైన రెస్క్యూ సిబ్బంది ఆ భవనంలో చిక్కుకున్న 35 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు, డర్నిట్స్కి జిల్లాలో జరిగిన మరో దాడిలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, 14 మంది గాయపడ్డారు. ఇక్కడ ఇళ్లు పూర్తిగా కూలిపోయి భారీ ఎత్తున మంటలు చెలరేగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.కీవ్‌పై జరిగిన ఈ వినాశకర దాడుల వెనుక తమ వ్యూహాత్మక లక్ష్యాలు ఉన్నట్లు రష్యా రక్షణ శాఖ స్పష్టం చేసింది. రాజధాని కీవ్ సమీపంలో ఉన్న కీలకమైన సైనిక పారిశ్రామిక కేంద్రాలను, అలాగే లాజిస్టిక్ హబ్‌లను (రవాణా కేంద్రాలను) లక్ష్యంగా చేసుకునే ఈ దాడులు నిర్వహించినట్లు రష్యా అధికారికంగా వెల్లడించింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో, రష్యా ఉద్దేశపూర్వకంగానే జనసాంద్రత కలిగిన ప్రాంతాలు మరియు

## మూడు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్ జనసంఘర్షణ**

ఎండలు, వానాకాలం ఆరంభంలో ఎదురైన తీవ్రమైన ఎల్‌నినో ప్రభావంతో పంటలు ఎండిపోతాయేమోనని ఆందోళన చెందిన తెలంగాణ రైతులకు వాతావరణ శాఖ ఉపశమనాన్నిచ్చే వార్త అందించింది. రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం అనుకూలించడంతో వాతావరణం చల్లబడటమే కాకుండా, రాబోయే మరో 3 రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.పంటలకు జీవకళ: ఇటీవల శుక్రవారం వరకు రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా ఎండిపోయే దశకు చేరిన పంటలకు కొత్త ప్రాణం వచ్చింది. ఎల్‌నినో ప్రభావం నుంచి ఉపశమనం: వర్షాభావ పరిస్థితులు క్రమంగా తొలగిపోతుండటంతో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. నీటి ఎద్దడి భయాలు ప్రస్తుతానికి తప్పుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
జలాశయాల్లో నీటి మట్టాలు: గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు



వాగులు, వంకలు జలకళను సంతరించుకోగా, స్థానిక చెరువుల్లో నీటి మట్టాలు గణనీయంగా పెరిగాయి.

## కేరళాలో భారీ వర్షాలు

**తిరువనంతపురం జనసంఘర్షణ**

కేరళ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదలు తీవ్ర విషాదాన్ని నింపాయి. శనివారం వీచిన వర్షాల ధాటికి సంభవించిన కొండచరియలు, జలదిగ్బంధం కారణంగా 8 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 8 మంది గల్లంతయ్యారు. ఈ విపత్తులో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు.తీవ్ర ఆస్తి నష్టం ఓ రెస్క్యూ ఆపరేషన్లు
ఇళ్ల ధ్వంసం: రాష్ట్రవ్యాప్తంగా 27 ఇళ్లు పూర్తిగా ధ్వంసమవ్వగా, 196 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పునరావాస శిబిరాలు: బాధితుల కోసం ఏర్పాటు చేసిన 209 సహాయక శిబిరాల్లోకి 5,792 మందిని తరలించారు. ముమ్మర క్లీనింగ్: వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టడంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో శుభ్రపరిచే పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాల్లో రాజకీయ శ్రేణులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొనాలని కేరళ ముఖ్యమంత్రి వి.డి. సతీసన్ పిలుపునిచ్చారు. కేరళ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రకారం కన్నూర్ జిల్లాలోని అయ్యన్‌కున్ను ప్రాంతంలో అత్యధికంగా 320 మి.మీ వర్షపాతం



నమోదైంది. ఉత్తర మలబార్ ప్రాంతంలో 90 మి.మీ నుంచి 180 మి.మీ వరకు భారీ వర్షం పడింది. పతనంథిట్ట, ఇడుక్కి, వయనాడ్, కొట్టాయం, కోజికోడ్, కన్నూర్ జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. బాధితులను రక్షించేందుకు బృందాలతో పాటు స్థానిక జాలర్లు, పడవులను రంగంలోకి దించారు. ఐఎమ్‌డీ రాబోయే పరిస్థితుల దృష్ట్యా 12 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
03 సోమవారం, ఆగస్టు 2026

# తెలంగాణ రైజింగ్-2047'లో భాగస్వామ్యం అవ్వండి

### ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం సమష్టి కృషితోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

### సీఎస్ఆర్ ద్వారా కీలక పాత్ర పోషించాలని కార్పొరేట్ సంస్థలకు పిలుపు

### సదరన్ ఇండియా రీజినల్ కాన్ఫరెన్స్ ఆఫ్

### కంపెనీ సెక్రటరీస్'లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ :** కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) ద్వారా 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యసాధనలో భాగస్వామ్యం కావాలని కార్పొరేట్ సంస్థలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం సమష్టిగా కృషి చేస్తేనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ది ఇన్సిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ), హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో కొండాపూర్ లోని తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్ లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న '50వ సదరన్ ఇండియా రీజినల్ కాన్ఫరెన్స్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్'ను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 'తెలంగాణ రైజింగ్-2047' అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో సాకారమయ్యే అభివృద్ధి విజన్ అని వివరించారు. ఆర్థిక వృద్ధితో పాటు సామాజిక పురోగతి సమాంతరంగా సాగేలా... ఆవిష్కరణల ద్వారా ఉపాధి అవకాశాలు సృష్టించేలా... అభివృద్ధి ప్రతి నియోజకవర్గానికి, దాని ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా ఈ బృహత్తర ప్రణాళికను రూపొందించామన్నారు. ఈ లక్ష్య సాధనలో ప్రభుత్వం... పరిశ్రమలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ రంగం భాగస్వామ్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. సీఎస్ఆర్ ద్వారా సమాజంలో మార్పు తెచ్చే కార్యక్రమాల అమలుకు, పరిశ్రమల స్థాపనకు సంబంధించి ప్రతి దశలోనూ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు భాగస్వామిగా, సహాయకారిగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు భరోసానిచ్చారు. ఏఐ, డేటా గవర్నెన్స్, సైబర్ భద్రత వంటి అంశాలు కార్పొరేట్ ప్రపంచంలో కొత్త సవాళ్లుగా మారుతున్న నేపథ్యంలో కంపెనీ సెక్రటరీలు... కేవలం కంప్లయన్స్ నిపుణులుగా కాకుండా స్ట్రాటజిక్ బోర్డ్ అడ్వైజర్లుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కంపెనీలు కేవలం లాభార్జనే కాకుండా... సస్టైనబుల్, ఎథికల్ వ్యాపార వృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన కాన్‌స్టిట్యూయెన్సీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్( సీడీఎక్స్)కు నాలెడ్జ్ పార్ట్ నర్ గా ఉండేందుకు ముందుకొచ్చిన ' ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా' ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని కార్పోరేట్ కంపెనీలు, సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఐసీఎస్ఐ ప్రతినిధులు మహదేవ్ తిరునగరి, ఎం.దామోదరన్, శిల్పా, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ నోటిఫికేషన్ రాకపోవడంపై మనస్తాపం

### ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ యువకుడు

**ఖమ్మం :** గ్రూప్స్ నోటిఫికేషన్ రావడం లేదని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ముదిగొండ మండలంలో కలకలం రేపింది. యువతకు ఉద్యోగాలు హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. కాలయాపన చేస్తుండడంతో విసిగిపోయిన న్యూ లక్ష్మీపురంవాసి గడ్డం వేణు కుమార్ ఎలుకల మందు, ఇతర మాత్రలు తీసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. ప్రస్తుతం ఐసీయూలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న అతడు తాను ఎందుకు ఆత్మహత్యకు ప్రయత్నించాడో సూసైడ్ లేఖలో వెల్లడించాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం ముత్తారం శివారులోని ఫ్లలె చెరువులోని మిషన్ భగీరథ ప్లాంట్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న వేణు కుమార్ పీజీ వరకూ చదివాడు. గత అయిదేళ్లుగా గ్రూప్స్ కోసం ప్రిపేర్ అవుతున్నాడు. ప్రతి రోజు ఎ÷-లాంటు వద్దకు వెళ్లి.. పని చూసుకుంటూ.. అక్కడే చదువుకుని సాయంత్రం ఇంటికి వస్తాడు. రోజులానే శనివారం కూడా ఇంట్లో నుంచి వెళ్లాడు. అయితే.. సాయంత్రం సమయంలో నిరుద్యోగుల వాట్సాప్ గ్రూప్‌లో సూసైట్ నోట్ పోస్ట్ చేసి అతడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గ్రూపులో ఉన్నవారు అప్రమత్తమై వెంటనే అతడి తండ్రికి సమాచారం ఇవ్వగా.. వెళ్లి చూసేసరికి వేణు అపస్మారక స్థితిలో ఉన్నాడు. హుటాహుటిన అతడిని వైద్య చికిత్స నిమిత్తం ఖమ్మంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వేణు ఆత్మహత్యకు ప్రయత్నించిన చోట ఎలకల మందు, గుర్తు తెలియని మాత్రలను గుర్తించారు. ప్రస్తుతం ఐసీయూలో ఉన్న వేణు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. గ్రూప్ నోటిఫికేషన్ ఇవ్వడంలేదని మనస్తాపానికి గురై తను ఆత్మహత్యాయత్నం చేశానని సూసైడ్ లేఖలో వేణు కుమార్ వెల్లడించాడు.

## మాజీ ఎమ్మెల్యే కోసం పోలీసుల గాలింపు

**ఏలూరు :** గుంటూరు తూర్పు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు ముస్తఫా కోసం ఏలూరు జిల్లా నూజివీడు పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు ఆయన కుమారుడు బషీర్‌పై పలు క్రిమినల్ కేసులు నమోదు కావడంతో ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఈ క్రమంలో వారి వివరాలు తెలిస్తే చెప్పాలని కోరుతూ సోషల్ మీడియా వేదికగా ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. పొగాకు లోడుతో వెళుతున్న వాహనాన్ని బలవంతంగా తీసుకెళ్లడం, బాధితులను డబ్బు కోసం అపహరించడం, కులం పేరుతో దూషించడం వంటి ఆరోపణలపై మాజీ ఎమ్మెల్యే ముస్తఫా, ఆయన కుమారుడు బషీర్‌పై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అప్పటి నుంచి ముస్తఫా, బషీర్ పోలీసులకు కనిపించకుండా తిరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. అదే సమయంలో వారి ఆచూకీ తెలిసిన వారు వెంటనే సమాచారం అందించాలని కోరుతూ నూజివీడు పోలీసులు సోషల్ మీడియాలో ప్రకటన విడుదల చేశారు. ముస్తఫా, బషీర్ వివరాలు తెలిసిన వారు 9154876161, 9154876238 నంబర్లకు సమాచారం అందించి దర్యాప్తునకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు హామీ ఇచ్చారు. కాగా, ఈ వ్యవహారం ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# న్యాయవాది దారుణం హత్య

### విచక్షణారహితంగా వేటకొడవళ్లతో నరికి హత్య

**నాగర్‌కర్నూల్ :** జిల్లాలో ఓ న్యాయవాది అత్యంత దారుణంగా హత్యకు గురయ్యారు. పెంట్లవెల్లికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు, న్యాయవాది మల్లయ్య (55)పై దుండగులు పథకం ప్రకారం దాడి చేసి వేటకొడవళ్లతో నరికి చంపారు. ఈ ఘటన జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లయ్య పెంట్లవెల్లిలో క్లినిక్ నిర్వహిస్తూ ఆర్ఎంపీ వైద్యుడిగా, న్యాయవాదిగా జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం రాత్రి ఆయన క్లినిక్‌లో ఉండగా ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఆరోగ్య సమస్య ఉందని చెప్పి అక్కడికి వచ్చారు. వారిని పరిశీలిస్తున్న సమయంలో ఒక్కసారిగా మల్లయ్య కళ్లలో కారం చల్లి దాడికి పాల్పడ్డారు. అనంతరం ఆయనను క్లినిక్ నుంచి బయటకు ప్రధాన రహదారిపైకి లాక్కెళ్లి వేటకొడవళ్లతో విచక్షణారహితంగా నరికి హత్య చేశారు. తీవ్ర గాయాలతో మల్లయ్య అక్కడికక్కడే మృతిచెందారు. దాడి అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మల్లయ్య హత్య వెనుక భూ వివాదాలే ప్రధాన కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## డీలిమిటేషన్‌తో తమిళనాడుకు మోసం

### ప్రజాస్వామిక హక్కులు దూరం చేసే యత్నం

### విపక్షనేత రాహుల్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ :** నియోజకవర్గ పునర్విభజన బిల్లును కేంద్రం మరోసారి పార్లమెంటు ముందుకు తీసుకురానుందన్న వార్తల నడుమ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్‌ను తమిళనాడు ప్రజాస్వామిక హక్కులను దూరం చేసే కుట్రగా అభివర్ణించారు. తమిళనాడును బలహీనపరిచేలా బిల్లును రూపొందించారని అన్నారు. ఈ బిల్లును వీగిపోయేలా చేయాలని జాతీయ, ప్రాంతీయ పార్టీలకు పిలుపునిచ్చారు. బిల్లుకు మద్దతు ఇవ్వడమంటే తమిళనాడుకు ద్రోహం చేయడమేనని అన్నారు. తమిళనాడు వ్యక్తులు ఎవరూ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వకూడదని అన్నారు. ప్రతి వ్యక్తీ బిల్లును వ్యతిరేకించాలని అన్నారు. ప్రతి తమిళపార్టీ, జాతీయ పార్టీ బిల్లు వీగిపోయేలా చేయాలని కోరారు. ఇటీవల పశ్చిమబెంగాల్, మహారాష్ట్రలోని పరిణామాల నేపథ్యంలో పార్లమెంటులో ఎన్డీయే బలం పెరిగిందన్న వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం మరోసారి మహిళా రిజర్వేషన్, నియోజకవర్గ పునర్ విభజన బిల్లులను పాస్ చేయించుకునేందుకు ప్రయత్నించవచ్చన్న కామెంట్స్ వినిపించాయి. ఇటీవల కాంగ్రెస్‌తో విభేదాల నేపథ్యంలో డీఎంకే కూడా బిల్లు విషయంలో మెత్తబడే అవకాశం ఉందన్న వార్తలు వచ్చాయి. ఈ విషయమై ఇటీవల డీఎంకే నేత టీకేఎస్ ఈలంగోవన్ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్‌తో పునర్ విభజనకు లంకె పెట్టి బిల్లు పాస్ చేయించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని అన్నారు. ఈ విషయంలో పలు పార్టీలు రకరకాల సూచనలు ఇచ్చాయని, అయితే, డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాల సీట్లపై ప్రభావం పడకూడదని అన్నారు.

## స్వేచ్ఛ అంటే ఇష్టం వచ్చినట్లు చేయడం కాదు

### సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ముఖ్యమే

### చట్టాన్ని గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి

### జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్య

### దోవల్‌కు అమిత్ షా చేతుల మీదుగా

### తిలక్ జాతీయ పురస్కారం అందచేత

**ముంబై :** ఇటీవల దేశంలో యువత చేపట్టిన నిరసనలపై జాతీయ భద్రతా సలహాదారు, ఇండియన్ జేమ్స్ బాండ్ అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛ అంటే ఇష్టమొచ్చింది చేయడం కాదని యువతకు చురకలటించారు. స్వేచ్ఛతో పాటు సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ఉంటాయని యువత గుర్తుంచుకోవాలని హితవు పలికారు. స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు చట్టబద్ధమైన పరిధిలోనే ఉండాలని నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్యంలో శాంతిభద్రతలను కాపాడటం, చట్టాన్ని గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి అని గుర్తు చేశారు. స్వేచ్ఛను ఇష్టానుసారంగా ఏమైనా చేసే అనియంత్రిత హక్కుగా భావించవద్దని యువతను హెచ్చరించారు. దేశ భద్రత, ఇంటెలిజెన్స్ రంగాలలో చేసిన అసమాన సేవలకు గాను అజిత్ దోవల్ ప్రతిష్టాత్మక లోకమాన్య తిలక్ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం మహారాష్ట్రలోని పుణెలో జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా దోవల్ ఈ అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు లోక్‌మాన్య బాలగంగాధర్ తిలక్ 106వ వర్ధంతి సందర్భంగా లోక్‌మాన్య తిలక్ స్మారక్ ట్రస్ట్ ఈ పురస్కారాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాట సమయంలో ఉద్యమకారులు చేసిన త్యాగాలను యువ భారతీయులు స్మరించుకోవాలని సూచించారు. భారతదేశ జాతీయ చైతన్యాన్ని తీర్చిదిద్దడంలో తిలక్ పోషించిన పాత్ర.. ఆయన జీవితం నుంచి యువతరం స్ఫూర్తి పొందాలని కోరారు. నీట్ యూజీ 2026 క్వశ్చన్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా యువత పెద్ద ఎత్తున నిరసనలు తెలిపిన విషయం తెలిసిందే. నీట్ పేపర్ లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ చలో పార్లమెంట్?కు పిలుపునిచ్చింది. అఅయితే, ఈ చలో పార్లమెంట్ కార్యక్రమం తీవ్ర హింసాత్మకంగా మారింది. యువత నిరసనలను అణిచివేసేందుకు పోలీసులు దమనకాండ కొనసాగించారు. యువతపై లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్, పె÷-లలెట్ గన్స్ ఉపయోగించారు. కొన్ని చోట్ల పోలీసుల బలప్రయోగంపై యువత తిరగబడ్డారు. దీంతో సీజేపీ తలపెట్టిన చలో పార్లమెంట్ తీవ్ర హింసాత్మకంగా మారింది. విద్యార్థులపై పోలీసుల బలప్రయోగంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షాలు కూడా విద్యార్థుల దాడిని తీవ్రంగా ఖండించాయి. యువత, ప్రతిపక్షాల నుంచి ఒత్తిడి పెరగడంతో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో మరో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి తాత్కాలికంగా విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారు.

## తల్లి పాలే శిశువుకు తొలి టీకా

### తల్లిపాల శ్రేష్టతను గుర్తించాలి

### ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయాలి

### అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు

**హైదరాబాద్ :** పుట్టిన గంటలోపే తల్లిపాలు ప్రారంభించాలి.. తొలి ఆరు నెలలు తల్లిపాలే ఇవ్వాలని మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి తల్లి, ప్రతి కుటుంబానికి తల్లిపాల ప్రాముఖ్యతను చేరవేయాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. తల్లి పాలు ప్రతి శిశువుకు తొలి హక్కు, ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ పోషకాహారమని మంత్రి పేర్కొన్నారు. పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు శిశువుకు తొలి రోగనిరోధక టీకాలా పనిచేస్తాయని తెలిపారు. ప్రతి శిశువుకు పుట్టిన గంటలోపే తల్లిపాలను ప్రారంభించడం, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలే ఇవ్వడం, అనంతరం వయస్సుకు తగిన అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్లు తల్లిపాలను కొనసాగించడం ద్వారా పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు బలమైన పునాది ఏర్పడుతుందని మంత్రి చెప్పారు. తల్లి పాల వారోత్సవాలను కేవలం అధికారిక కార్యక్రమాలుగా కాకుండా ప్రజల్లో చైతన్యం కలిగించే ఉద్యమంగా నిర్వహించాలని మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, గ్రామాలు, వార్డుల్లో అవగాహన సమావేశాలు, ఇంటింటి సందర్శనలు, కమ్యూనిటీ కార్యక్రమాలు నిర్వహించి తల్లిపాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, సూపర్వైజర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను సందర్శించి గర్భిణీలు, బాలింతలు, ఆరు నెలల లోపు శిశువుల తల్లులు, రెండేళ్ల లోపు పిల్లల తల్లులకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వాలని మంత్రి సూచించారు. తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగిస్తూ శాస్త్రీయ అవగాహన కల్పించాలని, కుటుంబ సభ్యులను కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని కోరారు. ప్రసవం జరిగిన ప్రతి ఆసుపత్రిలో పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు అందేలా వైద్య సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని మంత్రి ఆదేశించారు. తల్లి పాల ప్రోత్సాహంలో అంగన్వాడీ వ్యవస్థ కీలక పాత్ర పోషించాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రం తల్లి శిశు ఆరోగ్యానికి మార్గదర్శక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. పోషకాహార లోపం లేని తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి శిశువుకు ఆరోగ్యవంతమైన జీవితానికి తల్లి పాలే బలమైన పునాది అని అన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయడంలో ప్రజాప్రతినిధులు, వైద్యులు, మహిళా సంఘాలు, అంగన్వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ప్రతి కుటుంబం భాగస్వాములు కావాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించేలా సమాజమంతా బాధ్యతతో ముందుకు రావాలని కోరారు.

# ఒక్కరోజులో రెండు లక్షలు దాటిన మీసేవ లావాదేవీలు

### తొలిసారి రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు

### దేశంలోనే నెంబర్ వన్ గా మీసేవ ఆన్‌లైన్ ప్లాట్ ఫార్మ్

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్** ప్రభుత్వ సేవలు, లావాదేవీలను ఆ÷-లనైన్ లో ఒకే వేదిక మీద అందిస్తోన్న మీసేవ మరొక రికార్డును నమోదు చేసింది. శుక్రవారం ఒక్క రోజే 2,20,172 లావాదేవీలు నమోదు అయ్యాయి. ఇలా ఒకే రోజు రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు జరిగాయని ఐటిశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు వెల్లడించారు. మీసేవ డిజిటల్ ఎ÷-లాట్ ఫామ్ ను మరింతగా అభివృద్ధి చేయటం, సేవలను విసృత పరచటం, ఆమేరకు ప్రజల వాడకాన్ని ప్రోత్సహించటంలో ప్రజాప్రభుత్వం చొరవచూపిస్తోంది. దీంతో కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. రాష్ట్ర పౌరులకు వేగంగా, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలను అందించేందుకు మీసేవ వేదికను ప్రభుత్వం నిరంతరం బలోపేతం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఒక్క రోజులో రికార్డు స్థాయిలో ఎలాంటి అవాంతరాలు లేని లావాదేవీల ద్వారా దేశంలోనే నెంబర్ వన్ గవర్నమెంట్ ఆ÷-లనైన్ ఎ÷-లాట్ ఫార్మ్ గా మీ సేవ నిలిచిందని మంత్రి అన్నారు.

÷-రతీ రోజు సరాసరి 70 నుంచి 80 వేల కార్యకలాపాలు మీసేవ ద్వారా నమోదవుతాయి. శుక్రవారం ఒకే రోజులో 2.20 లక్షలకు పైగా లావాదేవీలు నమోదయ్యాయి. వీటిల్లో ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఫ్యామిలీ కార్డు, రవాణాశాఖ, ఆదాయ ధృవీకరణ పత్రాల అప్లికేషన్లు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి.

ఘనత తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ సేవల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని మంత్రి ప్రకటించారు. పనితీరును మెరుగుపరచడం, సేవల లభ్యతను విస్తరించడం, కొత్త పౌర సేవలను అందుబాటులోకి తీసుకురావడం, సాంకేతిక, మౌలిక వసతులను బలోపేతం చేయడం లాంటి చర్యల ఫలితంగానే ఈ మైలురాయి సాధ్యమైందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలకు సేవలను అందించడంలో విశేష కృషి చేసిన నిర్వాహకులు, సాంకేతిక బృందాలను మంత్రి అభినందించారు. మీసేవ ద్వారా ప్రస్తుతం ఫ్యామిలీ కార్డు, ఆదాయ, కుల, నివాస ధ్రువపత్రాలు, వివిధ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ యుటిలిటీ చెల్లింపులు, అలాగే పలు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీసేవ కేంద్రాల్లో డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు
సులభంగా అందుబాటులో ఉన్నాయి. అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలను మీసేవలో చేర్చడం, ఆధునిక సాంకేతికతను వినియోగించడం, సేవల నాణ్యత, వేగం, పారదర్శకతను మరింత మెరుగుపరచడం ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# మందర్నాలో యథేచ్ఛగా ఇసుక డంపులు..

- అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

సాలూర / ఆగస్టు 2/( జన సంఘర్షణ)
సాలూర మండలం మందర్నా గ్రామంలో అక్రమంగా ఇసుక డంపులు ఏర్పాటు చేసి, యథేచ్ఛగా ఇసుక రవాణా జరుగుతోందని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివారులో నిల్వ చేస్తున్న ఇసుకను ప్రతి రోజు రాత్రి వేళల్లో బొలెరో వాహనాల ద్వారా బోధన్ మీదుగా నిజామాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణా విషయమై పలుమార్లు సాలూర రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు వాపోతున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడంతో పాటు సహజ వనరులు దోపిడీకి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అక్రమ ఇసుక డంపులను సీజ్ చేయడంతో పాటు, ఇసుక రవాణాలో పాల్గొంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**అధికారులకు హెచ్చరిక:** అక్రమ ఇసుక రవాణాను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత శాఖలు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, నిబంధనలు



ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే ఇటువంటి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# బీర్కూర్‌లో వైభవంగా బోనాల పండుగ సంబరాలు

- అలరించిన మున్నూరు కాపు సంఘం ఊరేగింపు

బీర్కూర్./ఆగస్టు 2/(జన సంఘర్షణ)
బీర్కూర్ మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం భవనం నుంచి ఆదివారం బోనాల పండుగ సంబరాలు అత్యంత ఘనంగా, కోలాహలంగా జరిగాయి. ఆషాఢ మాసం/శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా మున్నూరు కాపు సంఘం సభ్యులందరూ కలిసి అమ్మవారికి సమర్పించే బోనాలతో ఊరేగింపుగా బయలుదేరారు. మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో తలపై బోనాలు ధరించి, మంగళహారతులు పడుతూ గ్రామ వీధుల గుండా ప్రదర్శనగా వెళ్లడం విశేషంగా నిలిచింది. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాల మధ్య బీర్కూర్ వీధులన్నీ అమ్మవారి నామస్మరణతో మారుమోగాయి.





**హాజరైన ప్రముఖులు:** ఈ వైభవ సమారోహంలో బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామానికి, ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. అలాగే ఈ కార్యక్రమంలో: వార్డు మెంబర్ గాయత్రి, మున్నూరు కాపు సంఘం పెద్దలు, సంఘ ప్రతినిధులు సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా అమ్మవారికి నైవేద్యం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సంఘ సభ్యులందరూ ఒకటై, ఐక్యతతో ఈ వేడుకలను జరపడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# స్నేహితుల దినోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం

- చింతకుంట వృద్ధులకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేసిన సీపీఐ మిత్ర బృందం




మోస్రా,) ఆగస్టు 2:/( జన సంఘర్షణ)
స్నేహితుల దినోత్సవం సందర్భంగా మోస్రా మండలంలోని చింతకుంట గ్రామ వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు సీపీఐ మిత్ర బృందం సభ్యులు నిత్యావసర వస్తువులను పంపిణీ చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బియ్యం, పప్పులు, నూనె, కూరగాయలు, పండ్లు తదితర అవసరమైన వస్తువులను అందజేసి వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడారు. సమాజంలో వృద్ధులను ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రత్యేక రోజులను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం గొప్ప విషయమని వారు పేర్కొన్నారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు సీపీఐ మిత్ర బృందం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మిత్ర బృందం సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# టీజేఎంయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం

- 30 మంది జర్నలిస్టులకు సభ్యత్వ రసీదులు అందజేత
- యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు



2-8-2026జన సంఘర్షణ
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట పట్టణంలో ఆదివారం తెలంగాణ జర్నలిస్ట్స్ మీడియా యూనియన్ టీజేఎంయూ రాష్ట్ర యూనియన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఉదయరాఘవేంద్ర, అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షుడు నూనె హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్టేట్ ఈసీ, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్, జిల్లా కోశాధికారి ఏ.ఎం. కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్ మాట్లాడుతూ.. టీజేఎంయూ రాష్ట్ర యూనియన్ స్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ సేవలను వివరించారు. అలాగే యూనియన్ అనుబంధ సంస్థ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ఎన్ యూ జే ఐ లక్ష్యాలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. అనంతరం స్టేట్ ఈసీ, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్ చేతుల మీదుగా 24 మంది జర్నలిస్టులకు సభ్యత్వ రసీదులు అందజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారిపై నమోదవుతున్న కేసుల విషయంలో యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సభ్యులకు 24 గంటలూ,




వారంలో ఏడు రోజులూ యూనియన్ నాయకత్వం అందుబాటులో ఉంటుందని చెప్పారు. అశ్వారావుపేట నియోజకవర్గం, మండల స్థాయిలో పదవులు చేపట్టే సభ్యులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో అశ్వారావుపేట నియోజకవర్గంలో భారీ స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమంతో పాటు నియోజకవర్గ కమిటీ ఏర్పాటు కోసం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశానికి రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారు. నియోజక వర్గంలోని జర్నలిస్టులు, మండల స్థాయి రిపోర్టర్లు సభ్యత్వాలు తీసుకుని యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని, కొత్త సభ్యులను చేర్చి జర్నలిస్టుల సంక్షేమానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా స్టాఫర్లు, అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులు, మండల స్థాయి రిపోర్టర్లు, యూనియన్ సభ్యులు. ఎన్ సుబ్బారావు. పి సత్యనారాయణ. ఎం రవికుమార్. కే నరసింహారావు. యు హరి బ్రహ్మానందం. టి శివ శంకర్. జే దేవరాజు. ఏ శ్రీనివాస్ ముళ్లగిరి రమేష్. టి చంద్రశేఖర్. టీ మధు ప్రశాంత్. రాయల పోలయ్య. షేక్ అబ్బాస్. బి రాము. ఎస్ రాజశేఖర్. మడకం వెంకన్న బాబు. ఎస్కే గని. నార్లపాటి సోమేశ్వరావు. కొండ అరుణ్ కుమార్ . ఎం విజయ్. కే దుర్గారావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# “నేను ఎవరు?” – జ్ఞానదీప్తికి అక్షరాంజలి






పుస్తక రచయిత: పెద్దాడ వెంకట నరసింహారావు

రామాయణ రమ్యతలో రమ్యమైన ధర్మసారం,
మహాభారత మహోన్నతంలో మానవ జీవిత గమ్యం,
భాగవత భక్తి పరిమళంలో పరమాత్మ పరవశం,
భగవద్గీత బోధలలో బ్రహ్మజ్ఞాన వెలుగులు నింపి
వేదాంత వీధుల్లో విహరించిన విచక్షణతో,
ఉపనిషత్తుల ఊపిరిని ఉట్టిపడే పదాలతో,
తత్వశాస్త్ర తాత్పర్యాలను తేటతెలుగు తేనెలో కలిపి,
జ్ఞానగంగను జాలువారించిన కలం
“నేను ఎవరు?” అనే మహోన్నత గ్రంథం!
“నేను” అనేది శరీరమా?
లేదా శ్వాసలో దాగిన ప్రాణమా?
మనసా? బుద్ధియా? చైతన్యమా?
ఆత్మనా? పరమాత్మ ప్రతిబింబమా?
అనే అనంత ప్రశ్నల అడవిలో
ఆలోచనల దీపమై నడిపించే
అక్షర మార్గదర్శి ఈ అమూల్య రచన.
మరణం అంతమా?
మోక్షం ఒక మర్మమా?
పునర్జన్మ ప్రకృతి నియమమా?
కర్మే జీవన గమనమా?
అని సందేహించే ప్రతి హృదయానికి
శాస్త్రాన్ని సాక్షిగా నిలబెట్టి,
వేదాన్ని వెలుగుగా చూపించి,
విజ్ఞానాన్ని వేదికగా మలచి,
వివేకాన్ని విజేతగా నిలబెట్టిన
విలువైన వేదాంత విహారం.
భక్తికి భాష్యం, జ్ఞానానికి జ్యోతి,
ధ్యానానికి దిక్సూచి,
మానవత్వానికి మహోపదేశం
అదే ఈ గ్రంథపు మహిమ.



ఆత్మవిమర్శ అనే అద్దంలో తనను తాను చూసుకునే ప్రతి మనిషికి అంతరంగాన్ని ఆవిష్కరించే అమృతవాక్యాల అలంకారం ఇది. వేదాల వైభవాన్ని, ఇతిహాసాల ఇంగితాన్ని, పురాణాల పరమార్థాన్ని, తత్వశాస్త్రాల తేజస్సును ఒకే గ్రంథంలో ఒదిగి పెట్టిన జ్ఞానరత్న భాండాగారం ఇది. శ్రీ పెద్దాడ వెంకట నరసింహారావు! మీ కలం కేవలం అక్షరాలను రాయలేదు అజ్ఞానాంధకారాన్ని తొలగించే దీపాలను వెలిగించింది. మీ భావాలు కేవలం మాటలు కావు మనిషిని తనలోకి నడిపించే మహామంత్రాలు. “నేను ఎవరు?” అనే ప్రశ్నను పుస్తక శీర్షికగా మాత్రమే కాక, ప్రతి మనసులో శాశ్వతంగా మోగే ఆత్మజిజ్ఞాస ఘంటారావంగా మలిచిన మీ మేధస్సుకు హృదయపూర్వక అభినందనలు! మీ రచన మరెందరో హృదయాల్లో ఆత్మజ్ఞాన దీపాలను వెలిగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...

**శుభాభి అభివాదములతో... మీ బత్తుల వెంకటేశ్వర్లు, చర్ల.**

# స్నేహామే శాశ్వత సంపద



స్నేహమంటే స్వార్థం లేని స్వచ్ఛమైన అనుబంధం,
మనసును తాకే మధురమైన అనుభూతి బంధం.
కష్టాల తుఫానులో చేయి అందించే ధైర్యం,
కన్నీటి చుక్కల్లోనూ చిరునవ్వు పూయించే సౌహార్దం.
రక్తబంధం కాకపోయినా హృదయబంధం స్నేహం,
కాలం మారినా చెదరని అమూల్యమైన నేస్తం.
విజయానికి చప్పట్లు కొట్టే చేయి మాత్రమే కాదు,
ఓటమిలో భుజం తట్టి నిలబెట్టే తోడు కూడా.
మాటల్లో మాధుర్యం నింపేది స్నేహం,
మౌనంలోనూ మనసును చదివేది స్నేహం.
దూరాలు ఎంత పెరిగినా తగ్గని ఆప్యాయత,
జ్ఞాపకాల తోటలో నిత్యం విరిసే పుష్ప సుగంధం.
కులమతాలకు అతీతంగా కలిపే వంతెన స్నేహం,
ప్రేమకు, మానవత్వానికి చిరునామా స్నేహం.
ప్రపంచాన్ని ఒక కుటుంబంగా మార్చే మహాశక్తి,
ప్రతి హృదయంలో వెలిగే శాశ్వత దీప్తి.
ఈ అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా
ప్రతి మిత్రబంధం చిరకాలం చిగురించాలని,
ప్రతి హృదయం ప్రేమతో పరిమళించాలని,
ప్రతి అడుగులో స్నేహసౌరభం నిండాలని కోరుకుంటూ...
“స్నేహమే జీవితానికి చిరునవ్వు...
స్నేహమే మనసుకు చిరస్థాయి వెలుగు...
స్నేహమే మనిషికి నిజమైన సంపద...
స్నేహమే ప్రపంచాన్ని ఏకం చేసే మహా బంధం.”
మన మిత్రులందరికీ అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు! తెలియజేస్తూ...

**మీ మిత్రుడు బత్తుల వెంకటేశ్వర్లు, చర్ల.**

# మెదక్ జిల్లా బీజేపీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా వడ్ల జనార్ధన్ నియామకం

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జన సంఘర్షణ)**
మెదక్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా వడ్ల జనార్ధన్ నియామకం జరిగింది. ఈరోజు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది.మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా నాకు బాధ్యతలు అప్పగించినందుకు ఈ పదవికి నా వంతు కృషి చేసి బీసీల సమస్యల మీద పోరాడి బిజెపి మరియు ఓబీసీ మోర్చా కమిటీల సహకారంతో సమస్యలనుపరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని ఎంపీ మాధవ లేని రఘునందన్ రావుకి కృతజ్ఞతలు తెలుపుకుంటూ వారిని శాలువాతో సన్మానించడం జరిగింది. మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్‌ని కూడా సన్మానించడం జరిగింది. రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్‌కి, మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వల్దాస్ రాధా మల్లేష్ గౌడ్‌కి, జిల్లా కమిటీ సభ్యులందరికీ బిజెపి కుటుంబ సభ్యులందరికీ కూడా కృతజ్ఞతలతో ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.



జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం తెలుగు దినపత్రిక
సోమవారం
03 ఆగస్టు 2026

## ఆషాఢ బోనాల వేడుకల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి





రుద్రూర్/ ఆగస్టు 2: /ం(జన సంఘర్షణ)

రుద్రూర్ మండల కేంద్రంలో ఆషాఢ మాసం సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గ వ్యాప్తంగా బోనాల పండుగ వేడుకలు భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని కోటగల్లి కోటదుర్గమ్మ ఆలయం, సాయికృప నగర్ ఫేజ్--2 కాలనీలోని మైసమ్మ ఆలయం, అలాగే రుద్రూర్ పోచమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల ఆలయాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ శ్రీ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి కూడా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పంటలతో పుష్కలంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల ఉత్సవాల్లో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువతతో పాటు వేలాది మంది భక్తులు ఉత్సాహంగా పాల్గొని పండుగకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. డప్పు వాయిద్యాలు, శివసత్తుల నృత్యాలు, సంప్రదాయ కళారూపాల మధ్య జరిగిన ఈ వేడుకలు భక్తి, సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. “తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకం. అమ్మవారి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, రాష్ట్రంలో సుభిక్షం నెలకొనాలని కోరుకుంటున్నాం” అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

## బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో బాలుడికి తీవ్ర గాయాలు

- విధులకు ఆటంకం, పాత్రికేయులపై దురుసు ప్రవర్తన




రుద్రూర్/వర్ని ప్రతినిధి/ఆగస్టు 2/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలోని అక్బర్‌నగర్‌లో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం ఉద్రిక్తతకు దారితీసింది. జాతీయ రహదారి పనుల కారణంగా ప్రధాన రహదారిని మూసివేసి సర్వీస్ రోడ్డుపై భారీ వాహనాలను మళ్లించడంతో, అక్బర్‌నగర్ ఎస్సీ కాలనీకి చెందిన ప్రవీణ్ కుమారుడు సిద్ధార్థ్ రోడ్డుపైకి రావడంతో బోధన్ నుంచి బాన్సువాడ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలుడికి తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రమాదానికి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించిన బాలుడి కుటుంబ సభ్యులు, వర్ని సమీపంలోని ఓ ప్రైవేట్ పాఠశాల వద్ద బస్సును అడ్డుకుని నిరసన చేపట్టారు. పిల్లలు రోడ్లపై సంచరించే ప్రాంతాల్లో వాహనాలను అత్యంత జాగ్రత్తగా నడపాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాధిత బాలుడికి వైద్య సహాయం అందించేందుకు ఆర్టీసీ అధికారులు అంగీకరించినట్లు సమాచారం. నిరసనను అదుపు చేసేందుకు రుద్రూర్ ఎస్సై మనోజ్ కుమార్, పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సమయంలో మద్యం సేవించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు యువకులు పోలీసుల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా, ఎస్సైతో వాగ్వాదానికి దిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అంతేకాకుండా, సంఘటనను కవరేజ్ చేయడానికి వెళ్లిన పాత్రికేయులపైనా అసభ్య పదజాలంతో దురుసుగా ప్రవర్తించి, బెదిరింపులకు పాల్పడినట్లు సమాచారం. విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, వార్తా సేకరణలో ఉన్న మీడియా ప్రతినిధుల పట్ల ఈ తరహా ప్రవర్తనను స్థానికులు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో మీడియా ప్రజల గొంతుకగా పనిచేస్తుందని, విధులకు ఆటంకం కలిగించడం, పోలీసులపై పాత్రికేయులపై దురుసుగా ప్రవర్తించడం చట్టరీత్యా నేరమని స్థానికులు పేర్కొన్నారు. మద్యం మైకంలో పోలీసు సిబ్బంది, మీడియా మిత్రులను దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, పాత్రికేయ సంఘాలు అధికారులను కోరుతున్నాయి.

## రుద్రూర్ గ్రామంలో ఘనంగా చిన్నారి జన్మదిన వేడుకలు




రుద్రూర్/ఆగస్టు 2/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలంల కేంద్రం రుద్రూర్ గ్రామంలో ఆదివారం చిన్నారి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. టి. సంధ్య శేఖర్ దంపతుల కుమార్తె జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా కేక్ కట్ చేసి చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మానాన్నలు తమ కుమార్తె ఆరోగ్యంగా, ఆనందంగా, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. వేడుకల్లో పాల్గొన్న కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు చిన్నారికి పుష్పగుచ్ఛాలు, బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించిన ఈ వేడుక అందరినీ ఆకట్టుకుని, చిన్నారి జీవితంలో ఈ ప్రత్యేక రోజు చిరస్మరణీయంగా నిలిచింది.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ బహుకరణ

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా నిజాంపేట మండలం నందిగామ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ సందర్శించి విద్యార్థులను ఆప్యాయంగా పలకరించారు తదనంతరం విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ బహుకరించారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు పాఠశాల యజమాన్యం శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజిరెడ్డి,మాజీ సర్పంచ్ రాజగోపాల్, రూతికేష్, శ్రీను, జడ్చెరువు తండా సర్పంచ్ బాబు, సురేష్, రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శక్కర్‌నగర్ ఎస్సీ బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను సందర్శించిన తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు

బోధన్,/ ఆగస్టు 2: /(జన సంఘర్షణ)




బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ ఎస్సీ బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు ఆదివారం సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ కార్యదర్శి మదరోళ్ల నిఖిల్ విద్యార్థులతో సమావేశమై వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా, తాగునీటి సౌకర్యం, విద్యుత్, పరిశుభ్రత, వసతి, ఇతర మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా అనే అంశాలను పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తెలియజేయాలని, వారి హక్కుల పరిరక్షణకు తెలంగాణ విద్యార్థి పరిషత్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నిఖిల్ హామీ ఇచ్చారు. విద్యార్థుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతి, నాణ్యమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన హాస్టల్ వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, అధికారులు హాస్టళ్లను తరచూ తనిఖీ చేసి లోపాలను వెంటనే సరిదిద్దాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు కోరారు. విద్యార్థుల సంక్షేమంపై నిరంతర పర్యవేక్షణ ఉంటేనే వారి విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు లభిస్తుందని అభిప్రాయపడ్డారు.

## రుద్రూర్‌లో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహింపు



రుద్రూర్/ఆగస్టు 2/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో మాజీ మంత్రి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు, బోధన్ శాసనసభ్యులు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ బోధన్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయురారోగ్యాలతో నిండి మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేసేలా దేవుడు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వడ్ల నరేష్, పోతురాజు లింగం, బి. శివకుమార్, పార్వతి ప్రవీణ్, తోట సంగయ్య, గాండ్ల శ్రీనివాస్, ఫరఖాన్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. “ప్రజల ప్రేమాభిమానాలే నాయకుడికి నిజమైన బలం” అనే సందేశంతో రుద్రూర్‌లో జరిగిన ఈ జన్మదిన వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో సాగి అందరి ప్రశంసలు అందుకున్నాయి.

## శ్రీ మల్లన్న స్వామితో చిన్నారులు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జన సంఘర్షణ)



భక్తుల కొంగు బంగారం మల్లన్న స్వామి సన్నిధిలో చిన్నారులు. మెదక్ మండలం మంభోజిపల్లి గ్రామ శివారులోని కొయ్యగుట్ట మల్లన్న స్వామి ఆలయంలో చిన్నారులు ప్రత్యేకంగా దర్శనం చేసుకున్నారు. స్వామివారి ఆశీస్సులు పొందారు. చిన్నారులు ఆరోగ్యంగా, ఆనందంగా, ఉన్నత విద్యను అభ్యసిస్తూ సత్ప్రవర్తనతో ఎదగాలని శ్రీ మల్లన్న స్వామి ఆశీర్వదించారు. గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రామయంపేట పట్టణంలో బీసీ పోస్టర్ ఆవిష్కరణ

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జన సంఘర్షణ)



రామాయంపేటలో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధుల పేర్లు. మెట్టు గంగారం గౌరవాధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా. పోచమ్మల గణేష్ అధ్యక్షులు బీసీ యువజన సంఘం మెదక్ జిల్లా,రాగి రాములు. బీసీ రాష్ట్ర నాయకులు. సుంకోజు దామోదర్ బీసీ సంక్షేమ సంఘం కోశాధికారి మెదక్ జిల్లా బక్కన్న గారి యాదగిరి సర్పంచ్ అక్కన్నపేట్. మామిడి సిద్ధ రాములు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ బీసీ సంఘం.ఉడుత రాజేశం అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం రామంపేట మండలం.రెడ్డమైన నరేష్ బీసీ సంఘం జిల్లా నాయకులు, పిట్లా శ్రీశైలం అధ్యక్షులు ధర్మారం గ్రామం.గాండ్ల భాస్కర్ రిటైర్డ్ టీచర్.పోచమ్మల శ్రీనివాస్ బీసీ జిల్లా నాయకులు సాకలి నారాయణ ధర్మారం బీసీ నాయకులు.రాధా కిషన్ అక్కన్నపేట బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జన సంఘర్షణ)



రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గత నెలలో మాసాయిపేట మండల ప్రజల కోసం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల (ఐ క్యాంపు) కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ఈ ఐ క్యాంపులో నిపుణులైన వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలు అవసరమైన లబ్ధిదారులను గుర్తించారు. అనంతరం వారికి ప్రత్యేకంగా కంటి అద్దాలను తయారు చేయించి, నేడు మాసాయిపేట మండల కేంద్రంలో ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాజన్న ఫౌండేషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా అవసరమైన వైద్య సేవలు పొందలేని ప్రజలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజన్న ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

- గ్రామ పంచాయతీ సర్పంచ్ మానేగల రామకిష్టయ్య.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామ సర్పంచ్ మానెగల రామకృష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరలో జరగబోయే ఎల్లమ్మ జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎల్లమ్మ దేవాలయం ప్రతినిధులు పాల్గొన్నారు.

## తారకరామనగర్ కాలనీలో నల్ల పోచమ్మ దేవాలయంలో ఘనంగా 12వ బోనాల వార్షికోత్సవం

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జన సంఘర్షణ)



అమ్మవారిదయతో తారకరామనగర్ కాలనీ వాసులు సుభిక్షంగా ఉండాలని కాలనీవాసులు అమ్మవారిని మొక్కుకున్నారు. మెదక్ పట్టణంలోని తారకరామనగర్ కాలనీలో నేడు సాయంత్రం నల్ల పోచమ్మ దేవాలయంలో భక్తిశ్రద్ధలతో సామూహిక బోనాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు అలంకరించిన బోనాలను తలపై మోసుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు. భక్తుల జైజై ధ్వానాలు, డప్పు చప్పుళ్ల మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వేడుకల్లో ప్రత్యేక పూజలు, బోనాల ఊరేగింపు, మొక్కుల చెల్లింపు కార్యక్రమాలు నిర్వహించగా, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులుమహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధర్మకారి స్వరూప మాజీ కౌన్సిలర్ తిమ్మాన్నగారి అనిల్ కుమార్ భోజరాజు సాయి కృష్ణ మూర్తి, చంద్రయ్య దుబ్బ రాజయ్య,సీత రామలు గంగాధర్ ,నరేందర్ మహిందర్ విష్ణు వర్ధన్ తరుణ్ శ్రీకాంత్ హరి కుమార్, రాజేందర్, నవీన్ కరుణాకం, కేశవ్ పలువురు పాల్గొన్నారు.

## బోనం ఎత్తిన రుద్రూర్ సర్పంచ్ సునీత చంద్రశేఖర్

- అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు
- మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ

రుద్రూర్/ఆగస్టు 2/(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రం ఆదివారం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఆషాఢ బోనాల ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో, సంప్రదాయ వైభవంతో ఘనంగా నిర్వహించగా గ్రామమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. అమ్మవారి నామస్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగగా, భక్తుల రద్దీతో మహాలక్ష్మి ఆలయం కన్నుల పండువగా మారింది. ఈ వేడుకల్లో బోధన్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎంపీ బీవీ పాటిల్, ప్రముఖ న్యాయవాది వెంకటేశ్వర దేశాయ్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సునీత చంద్రశేఖర్ సంప్రదాయబద్ధంగా బోనం ఎత్తుకొని మహాలక్ష్మి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంటా సుఖశాంతులు నెలకొనాలని, ప్రజలను అంటువ్యాధులు, ఆపదల నుంచి కాపాడాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. భక్తుల జైజై ధ్వానాలు, మహిళల బోనాల ఊరేగింపులు, సంప్రదాయ వాద్యాల నినాదాలు, రంగురంగుల అలంకరణలతో రుద్రూర్ బోనాల జాతర ఆధ్యాత్మిక ఉత్సాహానికి ప్రతీకగా నిలిచింది. గ్రామస్థులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందగా, ఈ వేడుకలు రుద్రూర్ ప్రజలకు చిరస్మరణీయమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందించాయి.

# హెగ్డోలి గ్రామంలో ఘనంగా బోనాల సంబరాలు

- భక్తి పారవశ్యంలో శివశక్తుల ఆటలు

హెగ్డోలి / ఆగస్టు 2 :





హెగ్డోలి గ్రామంలో ఆదివారం బోనాల పండుగను గ్రామ ప్రజలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాల నడుమ గ్రామ వీధుల గుండా సాగిన ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా శివశక్తుల ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శివశక్తులు భక్తి పారవశ్యంలో చేసిన విన్యాసాలు, నృత్యాలు గ్రామ ప్రజలను ఉత్సాహపరిచాయి. చిన్నారులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పంటలు సమృద్ధిగా పండాలని భక్తులు ప్రార్థించారు. బోనాల వేడుకలతో హెగ్డోలి గ్రామం పండుగ వాతావరణంలో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పోతంగల్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల శంకర్, గ్రామ సర్పంచ్, నాగరాజు, వార్డ్ నెంబర్ గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కుర్కురేలో టాయ్ బాల్ మింగి చిన్నారి మృతి..

- అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు

మైసూరు/ఆగస్టు 2/(జన సంఘర్షణ)

మైసూరు: పిల్లల భద్రత విషయంలో తయారీ సంస్థలు, సంబంధిత అధికారులు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్తుచేసే విషాద ఘటన కర్ణాటకలోని మైసూరులో చోటుచేసుకుంది. కుర్కురే ప్యాకెట్ తింటున్న ఐదేళ్ల చిన్నారి అందులో ఉన్న టాయ్ బాల్‌ను ప్రమాదవశాత్తు మింగడంతో అది గొంతులో ఇరుక్కుపోయి ఊపిరాడక అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ వైద్యుల ప్రయత్నాలు ఫలించలేదు. ఒక్కగానొక్క కుమారుడిని కోల్పోయిన ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ ఘటనపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు వినియోగించే ఆహార పదార్థాల్లో ఇలాంటి చిన్న బొమ్మలు, ప్లాస్టిక్ వస్తువులు ఉంచడంపై సంబంధిత అధికారులు, ఆహార భద్రత సంస్థలు కఠిన నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పిల్లల ప్రాణాలకు ముప్పు కలిగించే ఉత్పత్తులపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**తల్లిదండ్రులకు సూచన:** చిన్నపిల్లలకు స్నాక్స్ లేదా బొమ్మలతో కూడిన ప్యాకెట్లు ఇచ్చే ముందు వాటిలో ప్రమాదకరమైన చిన్న వస్తువులు ఉన్నాయా లేదా తప్పనిసరిగా పరిశీలించాలి. పిల్లలు తినే సమయంలో పెద్దల పర్యవేక్షణ ఉండటం అత్యంత అవసరం.

**ప్రజల డిమాండ్:** "ఇలాంటి విషాదాలు మళ్లీ జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆహార భద్రత అధికారులు వెంటనే కఠిన మార్గదర్శకాలు జారీ చేసి, చిన్నారుల భద్రతకు



ప్రాధాన్యం ఇవ్వాలి" అని ప్రజలు కోరుతున్నారు.

# రుద్రూర్‌లో వైభవంగా మహాలక్ష్మి అమ్మవారి బోనాలు..

- భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ!

రుద్రూర్/ఆగస్టు 2 (జన సంఘర్షణ):





నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో ఆదివారం మహాలక్ష్మి అమ్మవారి బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. గ్రామంలోని ఆడపడుచులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకుని గ్రామ వతందార్ వెంకటేశ్వర దేశాయ్ నివాసం నుంచి మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వరకు డప్పు వాయిద్యాలు, డీజే సంగీతం, పోతురాజుల విన్యాసాలు, శివశక్తుల నృత్యాల మధ్య భారీ ఊరేగింపుగా తరలివచ్చారు. ఆలయంలో అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. అమ్మవారి కటాక్షంతో ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పంటలు పచ్చగా పండాలని, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఏడాది ఇదే ఉత్సాహంతో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ వేడుకలకు గ్రామ వతందార్ వెంకటేశ్వర దేశాయ్, గ్రామ సర్పంచ్ ఇందూర్ సునీత చంద్రశేఖర్, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కులకర్ణి సురేష్ బాబా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూర్ చంద్రశేఖర్, బచ్చు రామ్ సేట్, బద్దం సంజీవ్ రెడ్డి, పత్తి రాము, లక్ష్మణ్, కాటికే రామ్‌రాజ్, బొట్టే గజేందర్, డౌర్ సాయిలు తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన రుద్రూర్ మహాలక్ష్మి అమ్మవారి బోనాల వేడుకలు భక్తి, ఆనందోత్సాహాలతో కళకళలాడగా, గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిజిటల్ క్లాసుల ప్రారంభం

- విద్యార్థుల భవిష్యత్తుకు సాంకేతిక విద్యే బలమైన పునాది: పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ ప్రతినిధి:/ఆగస్టు 2/(జన సంఘర్షణ)




బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి డిజిటల్ క్లాసులను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణ, తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న విద్యా సౌకర్యాలు, డిజిటల్ బోధన వ్యవస్థను పరిశీలించి అధ్యాపకులతో, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం విద్యారంగంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. డిజిటల్ క్లాసుల ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా, లోతుగా అర్థం చేసుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థల్లోనూ ప్రైవేట్ స్థాయి సౌకర్యాలను కల్పిస్తూ, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "విద్యే జీవితాన్ని మార్చే మహాశక్తి. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో శ్రమిస్తే తప్పకుండా విజయాన్ని సాధిస్తాడు" అని ప్రోత్సహించారు. సమయపాలన, క్రమశిక్షణ, గురువుల పట్ల గౌరవం, నిరంతర సాధన ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమేనని సూచించారు. డిజిటల్ క్లాసులను సద్వినియోగం చేసుకొని సందేహాలను వెంటనే నివృత్తి చేసుకుంటూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ తండాకు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని లక్ష్మీ మాట్లాడుతూ, గత ఏడాది అక్టోబర్ నెలలో హాస్టల్ నుంచి కళాశాలకు రాకపోకల్లో ఎదురైన ఇబ్బందులను గుర్తించి తమ కోసం ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించిన పోచారం శ్రీనివాసరెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాల, నర్సింగ్ కళాశాల వంటి విద్యాసంస్థలను అభివృద్ధి చేసి బాన్సువాడను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పోచారం గారు చేసిన కృషి అభినందనీయమని, విద్యార్థుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సలాం, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, అధ్యాపకులు, బోధన సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. డిజిటల్ క్లాసుల ప్రారంభంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడి, గ్రామీణ విద్యార్థులకు ఆధునిక విద్య మరింత చేరువ కానుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# అంగరంగ వైభవంగా సికింద్రాబాద్ శ్రీ ఉజ్జని మహంకాళి అమ్మవారి బోనాలు





- మంత్రులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరపున జగన్మాతకు బోనాలు పట్టపస్త్రాలు సమర్పణ
- పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సికింద్రాబాద్/ఆగస్టు 2/(జన సంఘర్షణ)

అంగరంగ వైభవంగా సాగుతున్న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరపున జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించారు.ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు శ్రీమతి కొండా సురేఖ పొన్నం ప్రభాకర్, అనసూయ సీతక్క పలువురు ప్రజాప్రతినిధులు లష్కర్ బోనాల జాతరలో పాల్గొన్నారు.

# బాన్సువాడ నియోజకవర్గంలో ఆషాఢ బోనాల సంబరాల్లో బీజేపీ సందడి

- ఆలయాల్లో బోనం ఎత్తి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎంపీ బీబీ పాటిల్

బాన్సువాడ/ఆగస్టు 2/(జన సంఘర్షణ)

బాన్సువాడ నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన ఆషాఢ బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బీబీ పాటిల్ వివిధ ఆలయాలను సందర్శించి అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొని రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల శోభాయాత్రల్లో సందడి చేశారు. డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, మహిళల భక్తి గీతాలతో ఆలయ ప్రాంగణాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తి, సంప్రదాయం, సంస్కృతికి ప్రతీకగా నిలిచిన ఈ బోనాల వేడుకలు బాన్సువాడ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి.





# కోటదుర్గమ్మ బోనాల ఉత్సవాల్లో భక్తి వెల్లువ..

- మున్సిపల్ చైర్పర్సన్ కాసుల విజయ బాలరాజ్ ప్రత్యేక పూజలు

బాన్సువాడ/ఆగస్టు 2:(జన సంరక్షణ)

బాన్సువాడ పట్టణంలోని శ్రీ కోటదుర్గమ్మ ఆలయంలో నిర్వహించిన ఆషాఢ బోనాల మహోత్సవాలు భక్తుల జయజయధ్వానాల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర ఉత్సవాల్లో బాన్సువాడ మున్సిపల్ చైర్పర్సన్ కాసుల విజయ బాలరాజ్ కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరికీ లభించాలని, పట్టణ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆమె మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కళకళలాడగా, డప్పు వాయిద్యాలు, మంగళ



వాయిద్యాలు, శివసత్తుల విన్యాసాలు, మహిళల బోనాల ఊరేగింపులతో పండుగ వాతావరణం నెలకొంది. అదేవిధంగా బాన్సువాడ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు కాసుల రోహిత్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం అన్నదాతగా సేవలందించిన కోటగిరి రవికుమార్‌ను మున్సిపల్ చైర్పర్సన్ కాసుల విజయ బాలరాజ్, కో-ఆప్షన్ సభ్యుడు కాసుల రోహిత్, స్థానిక కౌన్సిలర్ రాజశేఖర్‌లు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. సమాజ సేవలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన రవికుమార్ సేవలను కొనియాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. బోనాల ఉత్సవాలు భక్తి, సంప్రదాయం, సామాజిక సేవల సమ్మేళనంగా విజయవంతంగా కొనసాగగా, భక్తుల ఆనందోత్సాహాలతో కోటదుర్గమ్మ ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి.

# బోనాల సంబరాల్లో మాజీ ఎంపీ బీబీ పాటిల్..

- భక్తి, సంప్రదాయాలకు ప్రతీకగా వేడుకలు

వర్ని/ఆగస్టు 2:(జన సంఘర్షణ)

ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ వర్ని మండల కేంద్రంతో పాటు అంబం, రుద్రూర్ మండల కేంద్రాల్లో నిర్వహించిన బోనాల మహోత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించిన భక్తులను పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.



బోనాల ఉత్సవాల్లో మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు మోసుకుంటూ చేసిన ఊరేగింపులు, డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ ప్రాంగణాలు భక్తజన సందోహంతో కళకళలాడుతూ కన్నులపండువగా మారాయి. ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో



పాల్గొని బీబీ పాటిల్ గారికి ఘన స్వాగతం పలికారు. భక్తి, ఐక్యత, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన ఈ బోనాల వేడుకలు ప్రజల్లో ఆనందోత్సాహాలను నింపి ఆదర్శవంతంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పొతంగల్ మండల్, అధ్యక్షుడు బజరంగ్, మాజీ సర్పంచ్ విజయ పటేల్, మాజీ అధ్యక్షుడు ప్రకాష్ పటేల్, హరికృష్ణ, ఓమన్న పటేల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రుద్రూర్‌లో బోనాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు, రైతులు

రుద్రూర్ ప్రతినిధి:/ఆగస్టు 2/(జన సంఘర్షణ)




రుద్రూర్ మండల కేంద్రంలో ఆషాఢ బోనాల పండుగ సందర్భంగా బాన్సువాడ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ను కోటగిరి మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, తేల రవి యువసేన సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహాలక్ష్మి అమ్మవారి కటాక్షంతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అదే విధంగా కోటగిరి మండలానికి చెందిన పలువురు రైతులు కూడా మాజీ ఎమ్మెల్యేను కలిసి ఆప్యాయంగా పలకరించారు. స్థానిక వ్యవసాయ పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, మండల అభివృద్ధి, సాగునీటి అవసరాలు, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సంక్షిప్తంగా చర్చించారు. రైతుల అభిప్రాయాలను ఆయన శ్రద్ధగా విని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, రైతులు కలిసి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు శాలువాతో ఘనంగా సన్మానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. బోనాల పండుగ ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ ఆత్మీయ భేటీ స్నేహపూర్వకంగా, ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల వర్ని మండల సీరియల్ బీఆర్ఎస్ నాయకులు, ఎలమంచిలి శ్రీనివాసరావు, తేల రవి యువసేన సభ్యులు, రైతులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొని బోనాల పండుగ విశిష్టతను చాటిచెప్పారు. పండుగ సందర్భంగా పరస్పర అభినందనలు తెలియజేసుకుంటూ ఐక్యత, సోదరభావం, సామాజిక సమైక్యతను ప్రతిబింబించేలా ఈ సమావేశం నిర్వహించడం.

# కిసాన్ మోర్చా నూతన బాధ్యులకు మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఘన సన్మానం



బాన్సువాడ/ఆగస్టు 2:/(జన సంఘర్షణ)

ఇటీవల భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర మీడియా వింగ్ కో-కన్వీనర్‌గా నియమితులైన జగ్గారి సుమంత్ రెడ్డిని, అలాగే జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అర్కల సాయిరెడ్డిని జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీబీ పాటిల్ నూతన బాధ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి, రైతు సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారు కీలక పాత్ర పోషిస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కిసాన్ మోర్చా పదాధికారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన బాధ్యులను అభినందించారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఆనందాన్ని పంచుకున్నారు. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహభరితమైన వాతావరణం నెలకొనగా, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సంబరాలు నిర్వహించారు. నూతన బాధ్యుల నియామకం పార్టీకి మరింత బలాన్ని చేకూర్చి, రైతు సమస్యల పరిష్కారంలో కిసాన్ మోర్చా మరింత చురుకైన పాత్ర పోషిస్తుందనే ఆశాభావాన్ని నాయకులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొతంగల్ అధ్యక్షుడు కల్లూరు బజరంగ్, మాజీ అధ్యక్షుడు ప్రకాష్ పటేల్, ఓమన్న పటేల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం | తెలుగు దినపత్రిక
సోమవారం
03 ఆగస్టు 2026

## చౌడేపల్లిలో కన్నుల విందుగా స్నేహితుల దినోత్సవం



**చౌడేపల్లి ఆగస్టు 02 జన సంఘర్షణ**
మండల కేంద్రమైన చౌడేపల్లి గ్రామంలో బజారు వీధిలోని కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం చూడముచ్చటగా కన్నులు విందుగా జరిగింది పై కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ కోశాధికారి ఇస్సా నాగలక్ష్మి , వాసవి క్లబ్ ,వనిత క్లబ్ అధ్యక్షులు-ూా. రంగవల్లి,-ూా. శ్రీనాథ్, కార్యదర్శులు నాగలక్ష్మి, దీ. లోకేష్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## కోట బీజేపీకి కొత్త సారథి.. గునుపూడి హరిబాబు నియామకం!



**కోట ఆగస్టు 2 (జన సంఘర్షణ).**
భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎస్. వంశీధర్ రెడ్డి ఆదేశాల మేరకు, కోట మండల బిజెపి అధ్యక్షుడిగా గునుపూడి హరిబాబు అధికారికంగా నియమితులయ్యారు. ఈ నియామకం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు. కోట మండల బిజెపి అధ్యక్షులు గునుపూడి హరిబాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో కోట మండల బాధ్యతలను అప్పగించిన జిల్లా అధ్యక్షులు ఎస్. వంశీధర్ రెడ్డికి ఇతర రాష్ట్ర, జిల్లా పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ నాయకులు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరితోనూ కలిసికట్టుగా పనిచేస్తానని స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ప్రజాక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ ప్రచారం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని హరిబాబు పేర్కొన్నారు.

## జగమర్ల ఎరుకల కాలనీలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం

**పలమనేరు, ఆగస్టు 02 (జన సంఘర్షణ) :**



క్రిష్ణమ్మ గారి జీవన ధార ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పలమనేరు రూరల్ మండలంలోని జగమర్ల ఎరుకల కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరానికి ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ నాగరాజు, తుంబకుప్పం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై. ఎన్. సెల్వరాజు హాజరై రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 90 మందికి షుగర్ మరియు బిపి (రక్తపోటు) పరీక్షలు నిర్వహించి తగిన వైద్య సలహాలు అందించారు.115 మందికి వివిధ రకాల వ్యాధులకు సంబంధించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రిష్ణమ్మ జీవన ధార ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు క్రిష్ణమ్మ జనార్ధన్ మాట్లాడుతూ... గ్రామీణ, గిరిజన, వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎంటిఆర్ ప్రసాద్, నాగేంద్ర, కిరణ్, సుబ్రహ్మణ్యం, రమణలతో పాటు ఫార్మసిస్ట్ నిరూపమ, సలోమి, మంజుల తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉప్పల ధడియం రామమూర్తి స్మారక పురస్కారం అందుకున్న కవి 'చలంకోట బురుజు మునస్వామి'

**పలమనేరు, ఆగస్టు 02 (జన సంఘర్షణ) :**



"సమాజం మేలుకోరేదే మంచి సాహిత్యం. అటువంటి సాహిత్యం సమాజ అభ్యున్నతికి దోహదపడటంతో పాటు మానవ వికాసానికి పునాదిగా నిలుస్తుంది" అని ప్రముఖ కవి చలంకోట బురుజు మునస్వామి పేర్కొన్నారు. స్థానిక కళామందిరంలో ఆదివారం ఉదయం నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో ప్రముఖ కవి, భాషా సేవకులు ఉప్పల ధడియం రామమూర్తి స్మారక పురస్కారాన్ని ఆయన అందుకెళ్లారు. పురస్కారంతో పాటు రూ. 10,000 నగదు బహుమతిని నిర్వాహకులు ఆయనకు బహుకరించారు.ఈ సందర్భంగా అవార్డు వ్యవస్థాపకులు డాక్టర్ ఉప్పల ధడియం వెంకటేశ్వర, ఉప్పల ధడియం నాగేశ్వర మాట్లాడుతూ... తెలుగు సాహిత్యంలో నిలిచిపోయే ప్రవచనాలను చలంకోట బురుజు మునిస్వామి వెలువరించారని కొనియాడారు. ప్రాచీన, ఆధునిక సాహిత్యాలపై పూర్తి అవగాహనతో రచనలు చేస్తున్న ఆయన నిరంతర సాహిత్య కృషిని గౌరవిస్తూ ఈ పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు. తులసినాథం నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ అవధాని మల్లెల నాగరాజు పురస్కార గ్రహీతను సభకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యదర్శి పుష్ప, పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్. మాధవ్, విల్లు సంస్థ నిర్వాహకులు వల్లేరు హరినాయుడు, భాస్కర రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 03వ తేదీన జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

- జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ
- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి, ఆగస్టు 02 జన సంఘర్షణ :**
ఈ నెల 03 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ నెల 03 వ తేదీన సోమవారం తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు.



రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకు రావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జర్నలిస్టు సతీష్‌పై గూడూరు రూరల్ సీఐ అనుచిత వ్యాఖ్యలు

- రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఘ) ప్రకారం ప్రతి జర్నలిస్టులకు భావప్రకటన స్వేచ్ఛ ఉంది

**కోట (గూడూరు) ఆగస్టు 2 (జన సంఘర్షణ).**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరు పట్టణం లో ఎలక్ట్రానిక్ మీడియా విలేకరి సతీష్ పై నోరు పారేసుకున్న రూరల్ సీఐ కిషోర్ బాబు తీరు పై గూడూరు ప్రింట్ ఓ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జర్నలిస్టులు అగ్రహం వ్యక్తం చేస్తూఆదివారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టి రోడ్డు పై బైటయించి నిరసన వ్యక్తం చేశారు. ముందుగా రూరల్ సీఐ కిషోర్ బాబు రాజ్యాంగం హక్కులను ఉల్లంఘిస్తున్నారని బి.ఆర్ అంబెద్కర్ విగ్రహం కు అర్జీ ఇచ్చి జర్నలిస్టులు నిరసన తెలిపారు. సీఐ కిషోర్ బాబు డౌన్ డౌన్,"ఔవ ఝుత్ జీబర్‌అఎవ" (మాకు న్యాయం కావాలి),రూరల్ సీఐ క్షమాపణలు చెప్పాలి, జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరేతించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మీజూరు మల్లికార్జున రావు, రఘులుమాట్లాడుతూ..ఎలక్ట్రానిక్ రిపోర్టర్ సతీష్ పై



బూతు పురాణం రూరల్ సీఐ వ్యవహరించిన తీరు సిగ్గుచేటు జర్నలిస్టుపైఅవమానకరంగా మాట్లాడిన రూరల్ సీఐ కిషోర్ పై చర్యలు తీసుకోవాలి. సమాజంలో బాధ్యతగా ఉండాల్సిన అధికారులే జర్నలిస్టుల ను బూతులు తిట్టడం న్యాయమా...అంటూ వారు ప్రశ్నించారు. కోట నార్త్ గిరిజన కాలనీ లో ఓ మహిళ పై పెట్రోల్ దాడి జరిగి గూడూరు ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సమయంలో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ సతీష్ మరికొందరు వెళ్లి వివరణ తీసుకోని ఛానెల్ లో ప్రచురణ చేస్తే అది ఎదో పెద్ద తప్పుగా భావించిన రూరల్ సీఐ కిషోర్ బాబు10 పాస్ గాని ఎదవలు గొట్టాలు పట్టుకొని వస్తారు పనికి మాలినా కొడుకులు అంటూ అసభ్యకర వ్యాఖ్యలు చేయడం దారుణం అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఘ) ప్రకారం ప్రతి జర్నలిస్టులకు భావప్రకటన స్వేచ్ఛ ఉంది. జర్నలిస్టులు తప్పు చేస్తే చర్యలు తీసుకోండి. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నా జర్నలిస్టుల పై బహిరంగా అసభ్య పదజాలంతో దుషించడం తగదు అన్నారు. రూరల్ సీఐ తీరు పై గూడూరు జర్నలిస్ట్ లు నిరసనలు చేపట్టాం వెంటనే రూరల్ సీఐ కిషోర్ బాబు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి లేదంటే జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అంతే కాకుండా ఈ విషయాన్ని జిల్లా, రాష్ట్ర స్థాయి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. జర్నలిస్ట్ సతీష్ పై అమానుషంగా తిట్టడం సభ్య సమాజాన్ని తలదించుకునేలా ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృత్తమైతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని జర్నలిస్టులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువత విభాగం కార్యదర్శిగా థామస్ విజయ్

**రామ కుప్పం ఆగస్టు 2 జన సంఘర్షణ**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువత విభాగం కార్యదర్శిగా బల్ల గ్రామానికి చెందిన విజయ్ తామస్ను ఎన్నిక చేసినట్లు ఆ పార్టీ అధిష్టానం ఓ ప్రకటనలో పేర్కొంది బల్ల గ్రామానికి చెందిన విజయ్ తామస్ సర్పంచ్ గా కొనసాగి ప్రజలకు విశిష్ట సేవలు అందించి వైయస్సార్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశార థామస్విజయ్ చేసినసేవలను గుర్తించి రాష్ట్రస్థాయి పార్టీ పదవి అప్పగించారు ఈ సందర్భంగా థామస్ విజయ్మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనపై గురుత్రాబాధ్యతో అప్పగించిన పదవికి న్యాయం చేస్తూ ప్రజల సేవకు అంకితం అవుతాయని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎన్నికైన ధ్రువీకర పత్రాన్ని ఎమ్మెల్సీ కే ఆర్జె భరత్ అందించారు పదవి రావడానికి గల కారణమైన వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి వైయస్సార్ పార్టీ ఉమ్మడి జిల్లాలజిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి స్థానిక వైఎస్ఆర్ పార్టీ నేతలకు థామస్ విజయ్ కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మవారి సేవలో గోవా మంత్రి రోహన్ ఖౌంటే

**తిరుచానూరు, ఆగస్టు 02 (జన సంఘర్షణ)**



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని గోవా పర్యాటక శాఖ, సమాచార సాంకేతికత (ఐటి), ఎలక్ట్రానిక్స్ ఓ కమ్యూనికేషన్స్, ప్రింటింగ్ ఓ స్టేషనరీ శాఖ మంత్రి రోహన్ ఖౌంటే ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయం వద్ద వారికి ఆలయ సూపరింటెండెంట్ రమేష్ ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఆడి కృతిక భక్తుల కోసం క్యూ లైన్ ఏర్పాటు



**కార్వేటినగరం ఆగస్టు 2 (జన సంఘర్షణ):**
కార్వేటినగరం మేజర్ పంచాయతీ కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఆడికృతిక సందర్భంగా భక్తులకు నూతనంగా క్యూలైన్ ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి గర్భిణీ స్త్రీల కొరకు, వయోవృద్ధులు, బాలింత తల్లులకు, వికలాంగులకు ప్రత్యేక క్యూ లైన్ ను ఏర్పాటు చేశాము. ఇలాగే భక్తులందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేవిధంగా ఏర్పాటు చేశాము. స్వామివారి దర్శన పూర్తి వివరాలను తెలిపే విధంగా మండపం వీధి దగ్గర కొండకు వెళ్లే మార్గంలో బోర్డులను ఏర్పాటు చేశాము. కళ్యాణకట్ట, స్కంద పుష్కరిణి వద్ద మరియు ఆలయ పరిసర ప్రాంతాలలో శుభ్రం చేయడం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో బ్రహ్మోత్సవాలకు ఆదాయం

**కార్వేటినగరం ఆగస్టు 2 (జన సంఘర్షణ):**
కార్వేటి నగరంలో వెలసిన శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మ రాజ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు 2026 వ సంవత్సరం జామా ఖర్చుల వివరాలు: కంకణాలు ద్వారా



660ಖ500= 330000, హుండీలు, చదివింపులు ద్వారా =62496 విరాళాలు, ఉభయదారుల కట్టడం ద్వారా 620027 మొత్తం ఆదాయం 1012523, ఈ సంవత్సరం బ్రహ్మో త్సవాలు ఖర్చు రూ 740441, ఆదాయం. 1012523 ఖర్చు. - 740441 మిగులు, 272082 2026 వ సం మిగులు. 272082 2025 వ సం మిగులు ం 295000 రెండు సంవత్సరాల సంబంధించి మిగులు మొత్తం ఆలయ మిగులు 567082 వీటిని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.

జన సంఘర్షణ

సోమవారం
03 ఆగస్టు 2026

# మైనర్ల డ్రైవింగ్ ప్రమాదకరం చట్టరీత్యా నేరం

- శ్రీహరికోట ఎస్సై ఎస్. భాను ప్రసన్న హెచ్చరిక






**సూళ్ళూరుపేట ఆగస్టు 2 ఆదివారం (జనసంఘర్షణ)**
మైనర్ బాలబాలికలకు వాహనాలు ఇస్తే వారి భవిష్యత్తుతో పాటు, రోడ్డుపై వెళ్లే ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని శ్రీహరికోట ఎస్సై ఎస్. భాను ప్రసన్న స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడిన ముగ్గురు మైనర్ బాలురకు, వారి తల్లిదండ్రులకు ఎస్సై భాను ప్రసన్న సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పద్దెనిమిదేళ్లు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. సరదా కోసం లేదా అవసరం నెపంతో వాహనాలు ఇస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతరం నిఘా ఉంచాలని, డ్రైవింగ్ లైసెన్స్ వచ్చే వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని ఆమె సూచించారు. ఒకవేళ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే, వాహన యజమానులు మరియు తల్లిదండ్రులపైనే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. భారీగా జరిమానాలు విధించడంతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందన్నారు. పట్టణంలో వాహన తనిఖీలను మరింత తీవ్రతరం చేస్తామని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, పోలీసు శాఖకు సహకరించాలని ఎస్సై భాను ప్రసన్న కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మైనర్లు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ పారిశ్రామికవేత్త - ఏపీలో నవ శకానికి బాటలు

- సీఎం చంద్రబాబు వినూతన ఆలోచన.
- ఆ దిశలో ప్రభుత్వం కీలక అడుగులు.



**కుప్పం,ఆగస్టు 02 (జనసంఘర్షణ):**
పెట్టుబడులు వస్తే ఉద్యోగాలు వస్తాయి. కానీ ఉద్యోగాలపై పర్యవేక్షణ కూడా అంతే ముఖ్యమని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే ఎన్నికల్లో ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీని కేవలం ఎన్నికల వాగ్దానంగా కాకుండా ప్రభుత్వ బాధ్యతగా తీసుకుంది. ఉద్యోగాల కల్పన కోసం ప్రత్యేక మంత్రివర్గ ఉపసంఘం పనిచేయడం, వచ్చిన ఉద్యోగాలను ఆధార్తో అనుసంధానం చేసి పారదర్శక వ్యవస్థను తీసుకురావడం దేశంలోనే కొత్త ప్రయోగంగా చెప్పవచ్చు. యువతకు ఉద్యోగాలు కల్పించడం అంటే కేవలం పెద్ద కంపెనీలను తీసుకురావడం మాత్రమే కాదు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా అవకాశాలు పెరగాలి. అందుకే రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. “ఇంటింటికీ ఒక పారిశ్రామికవేత్త” అనే లక్ష్యం వినడానికి నినాదంలా అనిపించినా,గ్రామీణ పారిశ్రామికీకరణ దిశగా ఇది కీలక ఆలోచన.

## కాణిపాకం వారి సిద్ధిని సేవలో టీటీడీ సిఎస్ఓ మురళీకృష్ణ

**కాణిపాకం ఆగస్టు 2 (జనసంఘర్షణ)**



తిరుమల తిరుపతి దేవస్థానం సిఎస్ఓ మురళీకృష్ణ ఆదివారం కుటుంబ సమేతంగా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు, వీరితో పాటు చిత్తూరు అడ్మిన్ ఎస్పీ శ్రీ రాజశేఖర్ రాజు స్వామివారినిదర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్,సూపర్డెంట్ వాసు, కాణిపాకం ఎస్.ఐ నరసింహులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## కాణిపాకం వరసిద్ధిరి సేవలో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు

**కాణిపాకం ఆగస్టు 2 (జనసంఘర్షణ)**
తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు ఆదివారం కుటుంబ సమేతంగా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడుఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.



## కాణిపాకం లో భక్తిశ్రద్ధలతో సంఘటన చతుర్థి వ్రతం



**కాణిపాకం ఆగస్టు 2 (జనసంఘర్షణ)**
కాణిపాకం దేవస్థానం ఆస్థాన మండపం నందు ఆదివారం సంకటహర చతుర్థి సందర్భంగా వైభవంగా స్వామివారి సంకటహర గణపతి వ్రతం ఉదయం సాయంత్రం 4 బ్యాచుల్లో ఈ వ్రతంని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.ఓ శ్రీ పెంచల కిషోర్ గారు, మరియు చైర్మన్ మణి నాయుడు గారు, ఏఈఓ ధనపాల్, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాలాజీ నాయుడు, రవి, అర్చకులు, వేదపండితులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ రథంపై ఆడ వీధుల్లో దర్శనమిచ్చిన కాణిపాకం వరసిద్ధ వినాయక స్వామి



**కానిపాకం ఆగస్టు 2 (జనసంఘర్షణ)**
కాణిపాకం స్వామి వారి ఆలయంనందు ఆదివారంసంకటహర చతుర్థి సందర్భంగా సాయంత్రం స్వామివారినికాణిపాకంఆలయ మాడవీధుల్లో వైభవంగా సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని స్వర్ణ (బంగారు) రథం పై ఊరేగింపు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, ఈ.వో పెంచల కిషోర్ సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, రవి, ఉభయదారులు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి మైఖేల్ కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

**చిత్తూరు ఆగస్టు 2 (జనసంఘర్షణ)**
చిత్తూరు రూరల్ మండలం మాజీ జెడ్పీటీసీలు చిత్తూరు తెదేపా పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షుడు మైఖేల్ చిత్రపటానికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నివాళులు అర్పించారు. ఆదివారం చిత్తూర్ రూరల్ మండలం గువ్వకల్లులో జరిగిన మైఖేల్ శుభ స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే, స్థానిక నాయకులతో కలిసి నివాళులు అర్పించారు.



## కుప్పంలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక.

- కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్.




**కుప్పం,ఆగస్టు 02 (జనసంఘర్షణ)**
నియోజకవర్గ కేంద్రమైన కుప్పంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన వివరాలు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ వేదిక జరుగుతుందన్నారు. కుప్పంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతుందని వివరించారు. కుప్పం అర్బన్, కుప్పం రూరల్, గుడిపల్లి, శాంతిపురం, రామకుప్పం మండలాల్లోని ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో తెలియజేయాలన్నారు.

## నిరంతరం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం పై ఆలోచించే సి.ఎం.చంద్రబాబు ఉండడం గర్వకారణం.

- రాష్ట్ర టి.డి.పి.నాయకుడు రఘుచంద్ర గుప్త.



**బైరెడ్డిపల్లి ఆగస్టు2 (జనసంఘర్షణ)**
కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను గత 4 రోజులుగా విస్తృతంగా ఇంటి ఇంటికి కరపత్రాలు ను రాష్ట్ర టి.డి.పి.వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి రఘుచంద్ర గుప్త అందించి పార్టీకి ఎల్లపుడు మీ ఆశీస్సులు అందించి సహకరించాలని ఆయనకోరారు .నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి కృషి గురించి ఆలోచించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనకు ఉండడం గర్వించదగ్గ విషయమని ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్రం లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలుచేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు కె సాధ్యం అని ఆయన తెలిపారు. ఖజానా కాళీచేసి ,అభివృద్ధి ని పట్టించుకోని గతవైకాపా ప్రభుత్వ తీరును ఆయన పేర్కొని ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలనుప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**ఎస్ఆర్ పురం న్యూస్...**
జనం మెచ్చిన నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అని ఏపీ ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ చిన్న బాబు అన్నారు.. ఎస్ఆర్ పురం మండలం పద్మాపురం గ్రామంలో విలేజ్ క్లినిక్ ప్రారంభోత్సవానికి అలాగే మీ భూమి మీ హక్కు రాజముద్ర కలిగిన పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ చిన్నబాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా చిన్నబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఎప్పుడు ఏం చేస్తారో ఎప్పుడు ఎవరి ఇంటి మీద దాడి చేస్తారో అని భయం గా జీవించాం ఈ అరాచక ప్రభుత్వం లోఅన్ని చూసాం, అరాచక ప్రభుత్వం భూస్థాపితం అయింది తెలుగుదేశం ప్రభుత్వంలో అందరూ కలిసిమెలిసి అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలి మీకు మంచి ఎమ్మెల్యే థామస్ వచ్చారు రాత్రి రెండు గంటలైనా ప్రతి కార్యకర్త సమస్యను పరిష్కరించే ఇంటికి వెళు తున్నాడు ఇలాంటి మంచి మనసున్న ఎమ్మెల్యేను ఇబ్బంది పెట్టకుండా ఉండాలని కార్యకర్తలకు నాయకులకు దిశ నిర్దేశం చేశారు.. అలాగే పద్మాపురం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ థామస్కో పద్మాపురం గ్రామస్తులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ చిన్న బాబును ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు రుద్రప్ప నాయుడు చిట్టి బాబు నాయుడు మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు పద్మాపురం టిడిపి యువ నాయకుడు వాసు నాయుడు గజేంద్రనాయుడు శ్యామ్ నాయుడు జ్యోతి నాయుడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరుణుడి కరుణ కోసం శెట్టిపేటలో ఘనంగా ‘కప్పదేవర’



**చౌడేపల్లి ఆగస్టు 02 (జనసంఘర్షణ)**
సకాలంలో వర్షాలు కురవకపోవడంతో వరుణ దేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు మండలంలోని శెట్టిపేట గ్రామస్తులు ప్రాచీన ఆచారమైన ‘కప్పదేవర’ (కప్పల పెళ్లి) వేడుకను ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక మోక్ష గణపతి ఆలయం వద్ద పలు కార్యక్రమాలు నిర్వహించారు రుతుపవనాలు ముఖం చాటేయడం, ఆకాశంలో మబ్బులు కమ్ముకున్నా చినుకు రాలకపోవడంతో సాగుకు సిద్ధమైన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో వాన దేవుడి కరుణ కోసం గ్రామస్తులంతా ఏకమై సంప్రదాయబద్ధంగా ఈ వేడుకను జరిపారు.

## దామినేడు ఇందిరమ్మ గృహాల వద్ద ర్యాపిడ్ డ్రగ్ టెస్టులు

- తిరుచానూరు సిఐ సునీల్ కుమార్.

**తిరుచానూరు, ఆగస్టు 02 ((జనసంఘర్షణ)**
తిరుచానూరు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, చంద్రగిరి సబ్-డివిజన్ డీఎస్పీ బేతపూడి ప్రసాద్ సూచనల మేరకు, తిరుచానూరు పోలీస్ స్టేషన్ సీఐ బి. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో, ఎస్సైలు సుధాకర్, సిద్ధారెడ్డి, వారి సిబ్బంది కలిసి ఆదివారం దామినేడు ఇందిరమ్మ గృహాల వద్ద ర్యాపిడ్ డ్రగ్ టెస్టులు నిర్వహించారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co